# ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం

ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త



సమావేశానికి హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో అక్టోబర్ నుండి అమలులోకి తేనున్న నూతన మద్యం విధానం, హామీల అమలు, వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్



క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

శెట్టూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

శెట్టూరు మండలంలోని యర్రబోరేపల్లి గ్రామంలో ఏఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాబార్డు వాటర్ షెడ్‌పై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాబార్డ్ కమిటీ వారు తమ గ్రామంలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు, తమ గ్రామానికి నాబార్డ్ వారు చేసినటువంటి పనులను కలెక్టర్‌కి క్షుణ్ణంగా వివరించారు. అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకున్న రైతులు మాట్లాడుతూ.. నాబార్డ్ మా గ్రామానికి రావడం మేము చాలా సంతోష పడుతున్నామన్నారు. వర్షపునీరు ఎక్కడికి వెళ్లకుండా అక్కడికక్కడే ఇంకే విధంగా ఇంకుడు గుంతలు, చెక్ డ్యాంలు నిర్మించి భూ గర్భ జలాలు సవృద్ధిగా దొరికేటట్లు అభివృద్ధి, కార్యక్రమాలు చేపట్టారని అందుకుగాను ఇప్పుడు తమ పంట పొలాలు పచ్చని చెట్లతో నిండి ఉన్నాయని ఈ సందర్భంగా కలెక్టర్‌కి రైతులు తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఎంతో మారుమూల గ్రామంలో నాబార్డు నిధులతో గ్రామాన్ని సస్యశ్యామలం చేసినందుకు నాబార్డు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు ఉద్యోగులు సచివాలయ సిబ్బంది, ఎమ్మార్వో, ఎంపిడిఓ, పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్



అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శిస్తున్న జిల్లా కలెక్టర్

శెట్టూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

శెట్టూరు మండలం యర్రబోరేపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి అక్కడే ఉన్న అంగన్వాడి వన్ సెంటర్‌ను సందర్శించి అక్కడ ఉన్నటువంటి బాలింతలు, పిల్లలను ప్రభుత్వం అందిస్తున్న పోషకాంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సెంటర్‌ను చాలా పరిశుభ్రంగా ఉంచినందుకు సూపర్‌వైజర్, ఆయాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్‌విజిఎం కళాశాలలో స్వచ్ఛతహి కార్యక్రమం



స్వచ్ఛతహి కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యాలు

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా కళాశాల పరిసరాలలో క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టారు. ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17వ తేది న ఉంచి అక్టోబర్ 02వ తేది గాంధీజయంతి వరకు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు స్వచ్చతహి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా అవగాహన ర్యాలీలు, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ రహిత భారత్‌ను ఏర్పాటు చేయు లక్ష్యంలో భాగంగా ప్రతిరోజు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ కె.శ్రీధర్, డాక్టర్ కె.రవిశంకర్, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

# హోండా షోరూం లో చోరీ

కణేకల్లు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:



చోరీ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

కణేకల్లు మండల కేంద్రంలోని రామ్ నగర్‌లో ఉండే హోండా షోరూం నందు మంగళవారం అర్థరాత్రి చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు హోండా షోరూం సెట్టర్ తాళాలను పగలగొట్టి లోపలికి వెళ్లి క్యాష్ కౌంటర్‌లో ఉన్న సుమారు రూ.రెండు లక్షల నగదును దొంగలించారు. బుధవారం ఉదయం హోండా షోరూంలో చోరీ జరిగిన యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత...



పట్టుబడిన పిడిఎస్ బియ్యంను చూపుతున్న పోలీసులు

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్ మండల పరిధిలోని హీర్దేహాళ్ గ్రామ శివారుల్లో ఉన్న వంకలో పిడిఎస్ బియ్యం సంచిలు ఉన్నాయన్న సమాచారం రావడంతో వెంటనే డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి మరియు సిబ్బందితో కలిసి పిడిఎస్ బియ్యంను గుర్తించి సీజ్ చేశామన్నారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు పిడిఎస్ బియ్యంను హీర్దేహాళ్ గ్రామానికి చెందిన మారేష్ అనే వ్యక్తి అక్కడ భద్రపరిచినట్లు గుర్తించామన్నారు.

# సోమలాపురంలో అస్థవ్యస్థమైన వ్యవస్థ

- ఐదు సంవత్సరాలైనా శుభ్రం చేయని నీటి ట్యాంకు....
- ఎక్కడపడితే అక్కడ డ్రైనేజీల్లో చెత్తాచెద్దారం....
- ఎంపిటిసి మొండి మల్లికార్జున అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోని అధికారులు...

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:



గత ఐదు సంవత్సరాలు శుభ్రం చేయని నీటి ట్యాంకు

డి.హీరేహాళ్ మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో ఉన్న అంబేద్కర్ కాలనీలో వ్యవస్థ అస్థవ్యస్థంగా తయారైందని ఆ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ కాలనీలో ఉన్న కాలువల్లో చెత్తాచెద్దారం చేరి కాలువల్లోని నీరు రోడ్డు పైనే ప్రవహిస్తున్నాయని, దీంతో రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాలనీలో ఉన్న వాటర్ ట్యాంకును గత ఐదు సంవత్సరాల నుండి శుభ్రం చేయలేదని, కలుషితమైన నీటిని తాగి అనారోగ్యాల పాలవుతున్నామని ప్రజలు మండిపడుతున్నారు. డ్రైనేజీలు పూర్తిగా నిండిపోయి రోడ్డుపైనే మురికి నీరు ప్రవహిస్తుండటంతో దోమలు విపరీతంగా వ్యాప్తి చెంది డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర జ్వరాల బారిన పడి ఆసుపత్రి పాలువుతున్నామని ప్రజలు తమ బాధను వ్యక్త పరుస్తున్నారు. కాలనీలో చిన్న, పెద్ద అందరూ కలుషిత నీటినే తాగుతున్నామని, ఆ నీటిని తాగి ఎప్పుడు ఏమి జరుగుతుందో అర్థం కానీ పరిస్థితి నెలకొంద న్నారు. ఈ వ్యవస్థపై సోమలాపురం గ్రామ ఎంపిటిసి మొండి మల్లికార్జున పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికి అధికారులు మాత్రం పెడిచెవిన పెడుతున్నారని, ప్రజల రోగాలు పై అధికారులకు చిత్తశుద్ధి లేదని ఆయన ఆవేదన వ్యక్త పరిచారు. కనీసం కాలనీలో ఇలాంటి దుస్థితి నెలకొందని అధికారులకు సూచించినా ఒక్కసారైనా అధికారులు వచ్చి చూసిన పాపాన పోలేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సోమలాపురం గ్రామంలోని అంబేద్కర్ కాలనీని సందర్శించి, కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



డ్రైనేజీల్లో నిలిచిపోయిన చెత్తాచెదారం

# పిచ్చికుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు

రాయదుర్గం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త



పిచ్చికుక్కల దాడిలో దాయడిన చిన్నారి

పట్టణంలోని గుగ్గరట్టి ఏరియాలో పిచ్చికుక్కల దాడిలలో ఇద్దరు చిన్నారులు, ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గుగ్గరట్టి ఏరియాలో గత కొన్ని రోజులుగా పిచ్చికుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని బుధవారం ఏరియాలో అడుకుంటున్న ఇద్దరు చిన్నారుల పై దాడి చేయడంతో పాటు వ్యక్తి పై దాడిచేసి తీవ్ర గాయలపలైయ్యారన్నారు. దీంతో వెంటనే స్థానికులు గమనించి స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారన్నారు. పట్టణంలో కుక్కలు స్వేర విహారం పై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు అందించినా అధికారులు పట్టించుకోవడం లేదని గుగ్గరట్టి ఏరియా వాసులు వాపోతున్నారు. కావున సంబంధిత మున్సిపల్ అధికారులు కుక్కలపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# స్వచ్ఛత తోనే ఆరోగ్య సమాజం...



ర్యాలీ నిర్వహిస్తున్న కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:

పట్టణ సమీపంలోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలలో చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.రఘురామమూర్తి మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు స్వచ్ఛత ప్రాముఖ్యతను అనుసరించి వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమదానం ద్వారా కళాశాల ఉద్యాన పరిసరాలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. బుధవారం పట్టణంలోని కోతిగుట్ట సర్కిల్ నందు వాంటీర్లు ర్యాలీని ప్రారంభించి పరిశుభ్రత వైపు అడుగు వేయండి, వ్యాధులను ప్రాలద్రోలండి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అంటూ కోతిగుట్ట ప్రదేశాల్లో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డి.నారాయణ, జి.కోదండరాములు, సి.దొడ్డ నాగప్ప, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులను దగా చేస్తున్న ప్రభుత్వం

ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం



విలేఖర్లతో మాట్లాడుతున్న ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం..

కణేకల్లు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:

విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్న ఎన్డీఏ కూటమి అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ అన్నారు. కణేకల్లు లో బుధవారం ప్రతికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులు ఇచ్చిన కళాశాలలో మౌలిక వసతులు కల్పించలేమని చెప్పటం సిగ్గుచేటని, వైద్య, విద్యను అభ్యసించే విద్యార్థులకు కౌన్సిలింగ్ కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యారంగంపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థుల పక్షాన నాయకత్వం చూస్తూ ఊరుకునేది లేదని, నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులు ఇచ్చిన పులివెందుల మెడికల్ కళాశాలకు సీట్లు కేటాయించవద్దని రాష్ట్ర ప్రభుత్వమే లేఖ రాయడం తగదన్నారు. రాష్ట్రంలలో వేలాది మంది విద్యార్థులు లక్షల రూపాయలు ఫీజులు కట్ట కోచింగ్‌లు తీసుకుని ర్యాంకులు సాధిస్తే నేడు సరిపడ సీట్లు లేక ఇతర దేశాలలో వైద్య, విద్యను అభ్యసించడానికి మధ్యతరగతి విద్యార్థులు వెళ్తున్నారని, కానీ మన రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన మెడికల్ కళాశాలలో ఉన్న సీట్లను భర్తీ చేస్తే మన రాష్ట్ర విద్యార్థులకు మెడికల్ కళాశాలలో ఉన్న సీట్లను భర్తీ చేస్తే తమన రాష్ట్ర విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నూతన మెడికల్ కళాశాలలో మౌలిక వసతులు, నిర్వహణ ప్రొపెసర్ల, నియామకం చేపట్టలేక మాకు వద్దు అనడం వవైద్య విద్యార్థులను తీవ్రంగా అవమానించడమేనన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఎంసికి రాసిన లేఖను వెనక్కు తీసుకొని, మూడో విడత కౌన్సిలింగోన్ల పులివెందుల మెడికల్ కళాశాలకు సీట్లు కేటాయించాలని వైద్య విద్యార్థుల పక్షాన నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలలో ప్రగతి శీల ప్రజాసామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, కణేకల్లు మండల పీడీఎస్యూ నాయకులు శ్యామ్‌ప్రసాద్, భరణి, పూల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్సిజన్ అందక బాలుడు మృతి



ఆక్సిజన్ అందక మృతి చెందినట్లు నిర్ధారించిన పత్రాన్ని చూపుతున్న బాలుని తండ్రి

గుంతకల్లు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

ఆక్సిజన్ అందక ఓ బాలుడు మృతి చెందిన సంఘటన బుధవారం గుంతకల్లులో చోటు చేసుకుంది. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన షఫీ, జాస్మిన్ దంపతులకు చెందిన ఇంతియాజ్ (11 నెలలు) జ్వరంతో బాధ పడుతుండగా గత వారం రోజుల క్రితం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. బాలునికి ఫిట్స్‌తో పాటు ఊపిరితిత్తుల సమస్యను గుర్తించిన వైద్యులు వారం రోజుల పాటు వైద్యం అందించారు. బుధవారం ఉదయం శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూల్‌కు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో బాలుని తల్లిదండ్రులు ఓ ప్రైవేటు అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్ ఏర్పాటు చేసుకుని కర్నూల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆక్సిజన్ అయిపోవడంతో బాలుడు అపస్మారకస్థితిలోకి చేరగా వెంటనే బాలున్ని డోన్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు ఆక్సిజన్ అందక బాలుడు మృతి చెందినట్లు తెలిపారని బంధువులు తెలిపారు. ఆక్సిజన్ సిలిండర్ నిండుగా వుంచు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించావంటూ బాలుని తల్లిదండ్రులు, బంధువులు అంబులెన్స్ యజమానితో వాగ్వివాదానికి దిగారు. దీంతో అంబులెన్స్ యజమాని వారిపైనే దౌర్జన్యానికి పాల్పడినట్లు బంధువులు ఆరోపించారు. ఈ విషయంపై పోలీసులు జోక్యం చేసుకుని ఇరువురికి సర్దిచెప్పడంతో సమస్య సద్దుమనిగింది.

# టీ స్టాల్‌లో చోరీ

- రూ.1.15 లక్షల నగదు అపహరణ



సిసి కెమెరాలో రికార్డు అయిన వ్యక్తి

గుంతకల్లు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

పట్టణంలోని మార్కెట్‌లో వున్న ఓ టీ స్టాల్‌లో బుధవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. బాధితుడు గోవిందు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు టీ స్టాల్‌కు వున్న షెట్టర్ ఎత్తి షాపులో వున్న 1.15 లక్షల రూపాయల నగదుతో పాటు 15 వేల రూపాయల విలువ చేసే సిగరెట్లను దొంగలించినట్లు తెలిపాడు. గోవిందు అయ్యప్పస్వామి భక్తుడు కావడంతో మాలవేసుకుని ప్రతి ఏడాది తనతో పాటు తనకు తెలిసిన వారితో శబరిమలకు వెళుతుంటారు. ఈ నేపథ్యంలో జనవరి నెలలో శబరిమలకు వెళ్లడానికి ముందుగా టికెట్లు బుక్ చేసుకోవడానికి గాను తన స్నేహితుల వద్ద నుండి గోవిందు 1.15 లక్షల రూపాయలను సేకరించి తన టీ స్టాల్‌లో వుంచాడు. ఇది పసిగట్టిన గుర్తుతెలియని వ్యక్తులు షాపులో వున్న నగదు ఎత్తుకెళ్లారు. ఈ విషయంపై ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు గోవిందు తెలిపారు. సిసి పుటేజి ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నట్లు సిఐ మనోహర్ తెలిపారు.

# పరిశుభ్రతలో స్ఫూర్తిదాయకంగా మెలగాలి



గుత్తిలో ర్యాలీ చేస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

నేటి సమాజంలో గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ స్ఫూర్తిదాయకంగా మెలగాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమీషనర్ జబ్బార్‌మియా, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, పట్టణ కన్వీనర్ ఎంకె చౌదరి, తదితరులు పిలుపునిచ్చారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీచౌక్ వద్ద మానవహారంగా ఏర్పడి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి పలు వీధుల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, డ్వాక్రా సంఘాల మహిళలు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాలయపౌర్ణమి వేడుకలు

గుత్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

గుత్తి, గుత్తిఆర్ఎస్, గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం మహాలయ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీవాసవికన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి పసుపుకొమ్ములతో ప్రత్యేక అలంకరణ గావించారు. ప్రధాన అర్చకులు వాసుదేవశర్మ ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, అర్చనలు, సుగంధ ద్రవ్యాలతో అర్చనలు, తదితర ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ప్రత్యేకంగా అమ్మవారి వ్రతం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్ష, కార్యదర్శులు రాధాదేవి, కృష్ణవేణి, కోశాధికారి గీత, ఆర్యవైశ్యసంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాకంశ్రీకాంత్, కిషోర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వివాహిత మృతి

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త



మృతి చెందిన లక్ష్మీ...

డి.హీరేహాళ్ మండల పరిధిలోని మల్లికేతి గ్రామానికి చెందిన లక్ష్మి(28) సోమవారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్య మత్నంకు ప్పాడిందని ఆమె బుధవారం మృతి చెందినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు మల్లికేత్తి గ్రామానికి చెందిన లక్ష్మీ సోమవారం ఉదయం 6.30గంటల సమయంలో మొక్కజొన్న కు వాడే ముందును తాగడంతో అది గమనించిన ఆమె పిల్లలు గట్టిగా కేకలు వేయడంతో చుట్టు పక్కల వారి సహాయంతో భర్త కలిసి బళ్లారి విమ్స్ ఆసుపత్రిలో చేర్పించారన్నారు. బుధవారం ఉదయం 9గంటల సమయంలో ఆమె మృతి చెందినట్లు తెలిసిందని, తల్లి శివమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. మృతురాలికి ఇద్దరు కొడుకులు ఉన్నారన్నారు. మృతురాలి భర్తకు, భర్త అన్న రమేష్‌కు భాగ పరిష్కారాల విషయంలో తన భర్తకు తోటకు రాలేదని, మనస్థాపం చెంది ఇంటోన్ల మొక్కజొన్నకు వాడే మందు తాగడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు.

# ఈ నెల 20న జాబ్ మేళ....

రాయదుర్గం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:

ఈ నెల 20వ తేదీన పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసులు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమర్ రాజా గ్రూప్, రిలయన్స్ నిప్పాన్ లైప్ ఇన్సూరెన్స్, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్, వికాస్ అండీఎస్సీ కంపెనీల సహకారంతో ఏపిఎస్ఎస్డీసీ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా చేపడుతున్నామన్నారు. కావున పదవ తరగతి నుండి డిగ్రీ పూరినత చేసిన వారు సంబంధిత సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆయన కోరారు.

# విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి

ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త



మృతి చెందిన కౌలు రైతు బోయ దాసరి నరసింహులు

మండల పరిధిలోని మోపిడి గ్రామానికి చెందిన కౌలు రైతు బోయ దాసరి నరసింహులు (46) విద్యుదాఘాతంతో మృతి చెందిన ఘటన పెన్నహోబిళం గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...బోయ దాసరి నరసింహులు వడ్ల తిప్పయ్యచారి అనే వ్యక్తి సాగు చేస్తున్న పెన్నహోబిళం ఆలయ భూమి 5 ఎకరాలను కౌలుకు తీసుకొని అందులో వేరుశెనగ పంట సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం పంటకు నీరు పెట్టడానికిగాను పొలంలోకి వెళ్లిన నరసింహులు మోటారు ఆన్ చేయడానికిగాను స్టార్టర్ పెట్టె స్విచ్ వేస్తుండగా విద్యుత్ షాక్ తగలడంతో అమాంతం పక్కనున్న బావిలో పడిపోయాడు. దీంతో పక్కనే గన్నులు మారుస్తున్న, వరుసకు కొడుకైన చందు అనే వ్యక్తి తన బాబాయ్ ఏమైందని గట్టిగా అరుస్తూ పక్కనున్న పొలాల్లో పనిచేసుకొంటున్నటువంటి వారిని పిలువడంతో వారు వచ్చి బావిలో పడిన నరసింహులును బయటకు తీశారు. అప్పటికీ తీవ్ర అస్వస్థతకు గురైన అతన్ని 108లో చికిత్స నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా పరీక్షించిన వైద్యులు అతను మృతి చెంది చాలా సేపు అయిందని నిర్ధారించారు. మృతునికి భార్య నరసమ్మ, ఇద్దరు వివాహితులైన కుమార్తెలు కళావతి, మాధవి ఉన్నారు. అతనికి సెంటు సొంత భూమి కూడా లేదని కౌలు భూమిలో వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకొంటున్నాడని ప్రభుత్వం అతని కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పరిశ్రమల యాజమాన్యాలతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎంఓయూలు

ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త



ఎంఓయూను చూపుతున్న దృశ్యం

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యం వివిధ పరిశ్రమలతో ఎంఒయూలు కుదుర్చుకుంది. ఆ వివరాలను బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రఫ్ అలీ, ట్రిపుల్ ఇఇఇ శాఖాధిపతి వై.సురేష్‌బాబు, టీపీఓ అలీహాఫ్ హుసేన్ తెలిపారు. ఉరవకొండలోని ఇంటర్నేషనల్ ట్రాన్స్ ఫార్మర్స్ అధినేత యం.శ్రీధర్‌తో, ఎలైట్ పాక్ అధినేత యం.రోహిత్‌తో, అనంతపురం లోని షోగి ఇంజనీర్స్ అధినేత జి.సాయిప్రకాష్‌తో, ఎఫ్ఎండీ ఇన్‌ఫ్రా అధినేత హర్షితతో ఎంఒయూలు కుదుర్చుకున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ ఒప్పందాలతో కళాశాల, పరిశ్రమల మధ్య చక్కటి సమన్వయం ఏర్పడుతుందన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని, పరిశ్రమల సందర్భంగా, శిక్షణ కార్యక్రమాలను దోహదపడుతాయని వివరించారు.

# స్వచ్ఛత పరుగు, నడక నిర్వహించిన అధికారులు, ప్రజాప్రతినిధులు




ఉరవకొండ పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛత హీ సేవ ర్యాలీ

ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాల్లో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు బుధవారం పట్టణంలో స్వచ్ఛత పరుగు, నడక నిర్వహించారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి క్లాక్ టవర్ మీదుగా కవితా సర్కిల్ వరకు ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి, మండల పరిషత్ ఏఓ వి.జయరాములు, పంచాయతీ కార్యదర్శి ఎ.వి.రమణకుమార్, సచివాలయాల సిబ్బంది, వార్డు సభ్యులు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ పరుగు, నడక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అక్టోబర్ 2 వరకు జరిగే కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక వెలుగు కార్యాలయంలో ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి ఎ.వి.రమణకుమార్, ఏపీఎం శివయ్యతో కలిసి స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలపై స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బంది

ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

ఉరవకొండ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాధాశ్రమంలోని వృద్ధ అనాధలకు ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసపత్రి సిబ్బందిచే కంటి పరీక్షలు నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధ అనాధలకు కంటి పరీక్షలు నిర్వహించిన ఆప్తాలమిక్ అసిస్టెంట్లు రఫీక్, ఉష ఐదుగురికి ఆపరేషన్లు అవసరమని, మరో ఐదుగురికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆపరేషన్లు అవసరమైన వారిని బళ్లారికు తరలించి ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని, చూపు మందగించిన వారికి అద్దాలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు ఎం.సి.జయకృష్ణ, జోనల్ ఛైర్మెన్ పి.జి.ఎస్.నూర్‌మహమ్మద్, కార్యదర్శి బి.నగేష్‌బాబు, ఆశ్రమ నిర్వాహకులు, విద్యావేత్త డి.ఎర్రిస్వామి, సహాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాలయ పౌర్ణమి వేడుకలు

ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

మహాలయ పౌర్ణమి వేడుకలు బుధవారం ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మంగళవారం అర్ధరాత్రి మొదలు పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లోని వీధుల్లో ప్రజలు పొట్టేళ్లు, గొర్రెలు, మేకలను కోసుకొని రాత్రికిరాత్రే వండుకొని ఆరగించారు. మాంసాహార భోజన ప్రియులు తెల్లవారుజాము మొదలు రోజంతా వివిధ రకాల మాంసాహారాన్ని భుజించి విందులు చేసుకున్నారు. పౌర్ణమి సందర్భంగా పట్టణ, వివిద గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు జరుగగా సాంప్రదాయం ప్రకారం జోక్‌మార్క్‌ను ఊరేగించి పూజలు నిర్వహించిన అనంతరం ఎండిన కుంటల్లో వదిలేసి వచ్చారు. ఇలా చేయడంవల్ల సకాలంలో సంవృద్ధిగా వర్షాలు కురుస్తాయని ప్రజల నమ్మకం.

05ATP18_05ATP18.qxd 19-09-2024 AM 12:10 Page 1



## ఘనంగా 'పల్లె' జన్మదిన వేడుకలు



పల్లె జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న టీడీపీ నాయకులు

నల్లమాడ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త,

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి 72వ జన్మ దినం సందర్భంగా బుధవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన అభిమానులు నల్లమాడ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లుపంపిణీ చేశారు. మొదట మండల కన్వీనర్ మైలే శివశంకర నివాసగృహం వద్ద పార్టీ నాయకులతో కలిసి కేకు కట్‌చేసి స్వీట్లుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజకీయ ప్రస్థానం ప్రారంభం నుంచి ప్రజాసంక్షేమం కోసం పరితపించే నాయకుడని వారు కొనియాడారు. అధికారం ఉన్నా లేకపోయినా పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, విప్, ఛీఫ్‌విప్, మంత్రిగా పనిచేసిన ఘనత పల్లె రఘునాథరెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రమావత్ భారతీ, ప్రభాకర్‌రెడ్డి, సలాంఖాన్, దాదిరెడ్డి రాజశేఖరరెడ్డి, చిట్టిబాల రాజారెడ్డి, బుట్టినాగభూషణంనాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ మంజు నాథరెడ్డి, మహేంద్రనాయక్, బయారెడ్డి, ఉత్తంరెడ్డి, మంజునాథరెడ్డి, మట్టా రాజశేఖర్, డీలర్లు ప్రసాద్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మైలేశంకర, రెడ్డిపల్లి శ్రీరాములు, అగ్గిరాముడు, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ నరసింహులు, సూర్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపల్లెలో ఘనంగా పల్లె జన్మదిన వేడుకలు



కొండకమర్లలో కేక్ కోస్తున్న తెలుగుతమ్ముళ్లు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త : పల్లెపల్లెలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి 71వ జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం, కొండకమర్ల పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కోసి పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. అదే విధంగా గౌనిపల్లి, టి కుంట్లపల్లి, గాజుకుంటపల్లి, డబురువారిపల్లి, చింతమానుపల్లి తదితర గ్రామాల్లో తెలుగు యువత ఆధ్వర్యంలో కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లెకు జన్మదిన శుభాకాంక్షలను తెలియచేసేందుకు అనంతపురం, పుట్టపర్తికి భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, ఫాణిస్వామి, టిడిపి నాయకులు తుమ్మల మహబూబ్‌బాష, నిజాం, ఆరీఫ్‌ఖాన్, షాను, అబ్లూ, రామాంజినేయులు, చంద్రాయుడు, డీలర్లు సుకేష్‌బాబు, గంగులప్ప, షమూన్, గంగాద్రి, సంగాల శ్రీనివాసులు, జెరిపిటి అంజినప్ప, సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఎంపీటిసి శ్రీనివాసులు, అంజిన్‌రెడ్డి, బూదిలి సాంబశివారెడ్డి, మాజీ ఎంపిటిసి కీరేనాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గొర్ల శంకరయ్య, మాజీ వైస్ సర్పంచ్ సాదిక్‌వలి, గండికోట భాస్కర్, కోటబజారు భాస్కర్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణుడికి ప్రత్యేక పౌర్ణమి వేడుకలు



ప్రత్యేక అలంకరణలో ఉన్న శ్రీకృష్ణుడు



పూజల్లో పాల్గొన్న భక్తులు

నల్లచెరువు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: నల్లచెరువు మండల కేంద్రంలోని గీతా మందిరం లో వెలసిన శ్రీ కృష్ణుకి బుధవారం పౌర్ణమి సందర్భంగా ఆలయ అధ్యక్షులు దాదం శివారెడ్డి, ఆలయ అర్చకులు సుబ్రమణ్యం స్వామి, సురేష్‌స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం మంగళస్నానాలు, గంధం, కుంకుమ అర్చనలు, పాలాబిషేకాలు, పంచామృత నియమాలాతో స్వామివారిని అలకరించి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహిసూనత అనంతరం శ్రీకృష్ణభక్తి గీతాలు, భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూసిపల్లి నరసింహారెడ్డి, దామా అమర్నాథ్‌రెడ్డి, గుత్త మని, సూర్యనారాయణ, వెంకటరమణ, హనుమంతు, భక్తులు పాల్గొన్నారు.

## వర్కర్స్ కార్యాలయ ఆవరణంలో నిరసన తెలుపుతున్న కార్మికులు

### 9 నెలల జీతం, 25 నెలల పీఎఫ్ చెల్లించండి

### -5వ రోజు కొనసాగిన సీపీడబ్ల్యూ స్కీమ్ కార్మికుల సమ్మె

**ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

తమకు పెండింగ్‌లోవున్న 9 నెలల జీతం, 25 పీఎఫ్ చెల్లించాలని ఆర్‌డబ్ల్యూఎస్ సీపీడబ్ల్యూ స్కీమ్ కాంట్రాక్టు కార్మికులు డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు ఈనెల కార్మికులు 14వ తేదీ నుండి విధులను బహిష్కరించిన విషయం తెలిసిందే. బుధవారం 5వ రోజు నిరసన కార్యక్రమంలో కార్మికులు మాట్లాడుతూ స్కీమ్‌లో 24 మంది పనిచేస్తున్నామని అయితే తమకు ఇప్పటివరకు నెలనెలా జీతాలు మాత్రం అందడంలేదన్నారు. జీతాలు చెల్లించి పీఎఫ్ కట్టలేదని, ఈఎస్ఐ ప్రమాధ బీమా చెల్లించలేదన్నారు. స్కీమ్ కాంట్రాక్టర్ జె.బి.ఆర్ జనార్ధనరెడ్డికు, సబ్ కాంట్రాక్టర్ కె.మహానందరెడ్డికు బిల్లులు పడినప్పటికీ వారు తమకు మాత్రం జమ చేయలేదని వాపోయారు. ఇంటి బాడుగలలకు, కరెంటు బిల్లులు, పిల్లల చదువులకు, నీళ్ల విడిచేందుకు వెళ్లేందుకు రవాణా ఖర్చులు, కుటుంబ పోషణకు కష్టంగా మారిందన్నారు. తమకు షెడ్యూల్స్‌లో ఉన్న రేటు ప్రకారం ప్రతినెలా 1వ తేదీన జీతం, ఈపీఎఫ్ కట్టేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. కలెక్టర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కె.శ్రీనివాసులు, కె.మల్లికార్జున, జి.రామాంజినేయులు, వై.సాదిక్‌వలి, టి.కొల్లప్ప, బి.తిప్పయ్య, వై.లక్ష్మినారాయణ, డి.వన్నూరుస్వామి, బి.యర్రలింగప్ప, ఆర్.రమేష్‌బాబు, జె.ఉమాపతి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సేవ కార్యక్రమం మన అందరి బాధ్యత.. ఎంపిడిఓ శకుంతల



సచివాలయం I నందు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎంపిడిఓ శకుంతల



స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలలో రన్నే చేస్తున్న హెచ్ఎస్‌సి మెంబర్స్

నల్లచెరువు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల కేంద్రంలోని సచివాలయం-01నందు బుధవారం స్వచ్ఛత సేవా కార్యక్రమంను రెండవ రోజు ఎంపిడిఓ శకుంతల నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎస్‌సి మెంబర్స్‌కు మీటింగ్ నిర్వహించి అవగాహన కల్పిసూనత స్వచ్ఛతర కార్యక్రమం ద్వారా సచివాలయం సిబ్బంది స్టాఫ్ అందరూ కలిసి స్వచ్ఛత రన్ కార్యక్రమం ఆకట్టుకున్నారు. పురవీధులు గుండా మురికి వాడలు చెత్త చెదారం వంటి డ్రైనేజీ కాలువలను స్వచ్ఛత పాటించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మహాత్మాగాంధి కలలు కన్న గ్రామ స్వరాజ్యంతో పాటు స్వచ్ఛత భారత దేశాన్ని చూడాలన్న ఆకాంక్షలను నెరవేర్చడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, రాష్ట్ర ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వచ్ఛత హీ సేవా పథకం అమలు పరచాలని, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ తోనే స్వచ్ఛ గ్రామాలుగా రూపు దిద్దాలని మహాత్మాగాంధి నినాదంతో దీన్ని మొదలు పెట్టామని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛ భారత్ పాటించాలని తెలిపారు.

## నేడు పుట్టపర్తిలో పలు కార్యక్రమాల్లో పాల్గొనన్ను ఎమ్మెల్యే పల్లె సింధూర

**పుట్టపర్తి టౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

పుట్టపర్తి నియోజకవర్గంలో కొత్తచెరువు బుక్కపట్నం, పుట్టపర్తి మండలాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటించనున్నారని పార్టీ కార్యాలయం ఒక ప్రకటన విడుదలచేసింది. ఈసందర్భంగా ఆయా మండలాల్లో ఎమ్మెల్యే రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేయనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు కొత్తచెరువు, 4 గంటలకు బుక్కపట్నం, 5 గంటలకు పుట్టపర్తి రైతు భరోసా కేంద్రాల్లో ఎమ్మెల్యే చేతులు మీదుగా రైతులకు చిరుధాన్నాయలు, ప్రత్యామ్నాయ విత్తనానలు పంపిణీ చేయనున్నారు. అదే విధంగా సాయంత్రం 6 గంటలకు పుట్టపర్తిలో అన్న క్యాంటీన్‌ను పల్లె సింధూరరెడ్డి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, టిడిపి మండల, మున్సిపల్ పరిధిలోని కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా మాజీ మంత్రి పల్లె జన్మదిన వేడుకలు

**పుట్టపర్తి టౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. బుధవారం టిడిపి కార్యాలయంలో పల్లె చేతులు మీదుగా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పూలమాలలు, శాలువాలతో పల్లెను సన్మానించారు. నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలతో టిడిపి కార్యాలయం సందడిగా మారింది. గ్రీన్ భారత్ ఫౌండేషన్‌చైర్మన్ శంకర్ నారాయణ పల్లెను సత్కరించి మహాఘని మొక్కలను అందజేశారు. టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ.. ఊపిరి ఉన్నంత వరకు ప్రజా సేవలోనే కొనసాగుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పల్లె నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో పర్యటించగా కార్యకర్తలు ఘన స్వాగతం పలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యేపై అసత్య రాతలు మానుకోండి

### - అమరాపురం మండల టిడిపి నాయకులు

**అమరాపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజుపై ఓ దినపత్రికలో అసత్యరాతలు రాస్తున్నారని ఇది ఏమాత్రం సమంజసంకాదని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తేదేపా నాయకులు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గంలో 98 రోజుల్లో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి అనేక అభివృద్ధి కారక్రమాలను చేపట్టారని ఇందులో భాగంగా అమరాపురంలో వక్క మార్కెట్ ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కృషి చేశారన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్‌పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్ప, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, మాజీ ఎంపిపిలు కృష్ణమూర్తి, రామిరెడ్డి, యువనాయకులు నాగోనపల్లి మంజునాథ్, మారుతిప్రసాద్, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు చన్నప్ప, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, స్థానిక నాయకులు కొలస నాగరాజు, వాల్మీకి సాధికారిక సభ్యుడు మంజునాథ్, శివలింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడి పుట్టిన రోజున రక్తదాన శిబిరం

**బత్తలపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

ధర్మవరం టిడిపి ఇంచార్జ, అధికార ప్రతినిధి, యువనాయకుడు పరిటాల శ్రీరాం జమ్మదినాన్ని పురష్కరించుకుని బత్తలపల్లిలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేసినట్లు స్థానిక టిడిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 22న పరిటాల శ్రీరాం జన్మదినం కావడంతో మండలకేంద్రమైన బత్తలపల్లి ఆర్ కే ఫంక్షన్ హాలులో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ రక్తదాన శిభిరంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేయాలన్నారు.

## బోయిలపల్లిలో మారెమ్మ జాతరకు హాజైన దేవినేని ధర్మతేజ

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మండలంలో బోయలపల్లి గ్రామంలో మారెమ్మ జాతరకు హాజయ్యారు. టిడిపి నాయకులు దేవినేని ధర్మతేజ, ఆయనతోపాటు టిడిపి నాయకులు జాతరకు ఆయన వెంట వెళ్లారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు జాతరకు హాజరయ్యారు. టిడిపి నాయకులు, ఈ సందర్భంగా గ్రామస్తులు ధర్మతేజకు ఘన స్వాగతం పలికారు. అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరిని దేవినేని ధర్మతేజ పేరు పేరున పలకరించారు.




## .వాహనాలకు హెచ్ఎస్ఆర్‌పి ప్లేట్లు బిగింపు :రెండు నెలలు వాయిదా వేసిన హైకోర్టు

బెంగళూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటకలో ద్విచక్రవాహనాలు మరియు నాలుగు చక్రాల వాహనాలకు హైసెక్యూరిటీ రిజిస్టర్ నెంబరు ప్లేట్ల బిగింపు గురించి బుధవారం హైకోర్టు మరో రెండు నెలలపాటు వాయిదా వేస్తూ ఆదేశించింది. రాష్ట్ర రవాణాశాఖ సెప్టెంబర్ 15లోగా అన్ని వాహనాలకు హెచ్ఎస్ఆర్పీ నెంబరు ప్లేట్లు బిగించాలని నిబంధనలు విధించటంతో వీటి గడువు దాటిపోయింది. 15నుంచి మూడు రోజులు పాటు రియాయితి ఇచ్చిన ఆర్‌టివొ అధికారులు బుధవారం నుంచి నెంబరుప్లేట్ల సోదాలు జరిపేందుకు సిద్ధపడగా ఒక లాయరు కోర్టులో కేసుపెట్టి తమకు న్యాయం చేయాలని మనవి చేయగా రెండునెలల పాటు ఆర్‌టివొ అధికారులు వాహనాలదార్లపైన ఎలాంటి జరిమానాలు విధించకూడదని ఆదేశించారు. నవంబర్ 18వ తేదీలోపు అన్ని వాహనాలకు ఈ భద్రతా నెంబరు ప్లేట్లు బిగించుకోవాలని ఆదేశించారు. దీంతో వాహనదార్లకు రెండునెలల పాటు గడువు లభించింది. కర్ణాటక రోడ్లపైన నిత్యం కోటి 52లక్షల వాహనాలు సంచరిస్తున్నాయి. ఒక్క బెంగళూరులోనే కోటీ 9లక్షల ద్విచక్రవాహనాలు మరో 50వేలు ఇతర వాహనాలు తిరుగుతున్నాయి.

## బకెట్‌తో బట్టలు ఉతికేందుకు గొడవపడిన ఇద్దరు యువకులు ఒకడి హత్య :

ఆనేకల్ (బెంగళూరు నగరజిల్లా ), సెప్టెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి : బెంగళూరు నగరజిల్లా ఆనేకల్ తాలూకాలో బుధవారం ఇద్దరు యువకులు ఒక బకెట్ కోసం వాదులాడుకుని ఒకని ప్రాణాలమీదకు తెచ్చుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆనేకల్ తాలూకా ఇండ్లవాడి గ్రామం సిద్ధనపాళ్యలో నరేష్‌కుమార్ అనే యువకుడు తను బట్టలు ఉతుక్కునేందుకు స్నేహితుడి బకెట్ ఇవ్వాలని కోరగా ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఇది తీవ్రస్థాయికి చేరుకుని మరో యువకుడు నరేష్ కుమార్ తలపైన సిమెంటు ఇటుకరాయితో మోదీ హత్యచేశాడు. ఈ సమాచారం తెలుసుకున్న ఆనేకల్ పోలీసులు దుండగుడు సోమనాథ్‌ను అరెస్టుచేశారు. ఈమేరకు ఆనేకల్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.

## చామరాజనగర జిల్లాలో రోడ్డు ప్రమాదం :టిప్పర్ బైక్‌ను ఢీకొట్టి ముగ్గురు యువకులు మృతి :

గుండ్లుపేట (చామరాజనగర జిల్లా ) , సెప్టెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి : చామరాజనగర జిల్లా గుండ్లుపేట వద్ద బుధవారం వేకువజామున ఒక టిప్పర్ మోటారుసైకిల్‌ను ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడె మృతి చెందారు. వీరంతా కేరళకు చెందిన వారని పోలీసులు తెలిపారు. కేరళకు చెందిన యువకులు ఒక మోటారుసైకిల్‌పైన ముగ్గురు ప్రయాణీస్తుండగా ప్రమాదం సంభవించింది. టిప్పర్ బైకును ఢీకొట్టడంతో దినేష్, అంజు, ఇషాన్ అనే యువకులు మృతి చెందారు. ప్రమాదం జరిగిన స్థలానికి పోలీసు ఉన్నతాధికారులు హాజరై పరిశీలించారు.

## మండ్యలో ప్రవేట్ ఫైనాన్స్ కంపెనీల వేధింపులకు తాళలేక ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించిన మహిళలు



మండ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న సహకారసంఘాల మహిళలు.

మండ్య, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి : మండ్య తాలూకాలో పలు సేవా సంఘాల మహిళలకు స్వావలంబన పేరిట రుణసాయం అందించిన ప్రవేట్ ఫైనాన్సు సంస్థలు తమకు సకాలంలో వడ్డీ కట్టలేదంటూ మహిళలను వేదిస్తుండటంతో దాదాపు 50మంది మహిళలు బుధవారం మండ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి తమను ప్రవేట్ ఫైనాన్సు కంపెనీల బారినుంచి రక్షించాలని మొరపెట్టుకున్నారు. కొందరు స్వఛ్చంద సంఘాల మహిళలైతే ఏకంగా తమ వెంట ఉరితాళ్లు తెచ్చుకుని అధికారులను హెచ్చరించారు. కుటీరపరిశ్రమలకు ఆర్థికసాయం పేరిట ధనసాయం అందించిన ప్రవేట్ సంస్థలు తమను నిత్యం డబ్బు కట్టాలంటూ వేధిస్తున్నారు. మరోదారిలేక తామంతా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు ధర్నాలో పాల్గొన్న సరోజమ్మ అనే మహిళ చెప్పారు. జిల్లా కలెక్టర్ సదరు ఫైనాన్సు కంపెనీల యాజమాన్యాలతో చర్చించి ఒక పరిష్కారాన్ని చూపుతామని చెప్పారు.

## బెళగావిలో వినాయకుడినిమజ్జనం ట్రాక్టర్ కిందపడి ఇద్దరు యువకులు మృతి

బెళగావి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి : బెళగావి పట్టణంలో మంగళవారం రాత్రి జరిగిన వినాయకుడి నిమజ్జనం సమయంలో సాళువగల్లీలో కొందరు యువకులు ట్రాక్టర్‌పైన భారీ గణేశుడి విగ్రహాన్ని తరలిస్తుండగా ట్రాక్టర్ కిందపడి ఇద్దరు యువకులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సాళువ గల్లీలో జరిగిన గణేశుడి నిమజ్జనం కార్యక్రమంలో విరాజ్‌పాటిల్ మరియు సదానంద పాటిల్ అనే యువకులు ట్రాక్టర్ కిందపడి మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## భక్తిశ్రద్ధలతో కొనసాగిన బడే సోమప్పస్వామి గిరి ప్రదక్షిణ

### -గిరి ప్రదక్షిణలో పదుల సంఖ్యలో పాలొన్న భక్తులు



గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్న భక్తులు

ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర భాద్రపద పౌర్ణమి బుధవారం ఉరవకొండ కొండపై వెలసిన బడే సోమప్పస్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. తమిళనాడు రాష్ట్రంలోగల ప్రసిద్ధ మహా పుణ్యక్షేత్రం అరుణాచలంలోని అనుణాచలేశ్వరస్వామివారి గిరి ప్రదక్షిణ తరహాలో స్థానిక మూగబసవన్న కట్ట వద్ద నుండి సాయంత్రం ప్రారంభమైన గిరి ప్రదక్షిణ భక్త మార్కండేయస్వామి, రామలింగ చౌడేశ్వరి ఆలయంలోని రామలింగేశ్వరస్వామి, నీలకంఠేశ్వరస్వామి, కన్యకాపరమేశ్వరి దేవాలయంలో పరమేశ్వరస్వామి, కాశీలింగేశ్వరస్వామి, మల్లేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి, వీరభద్రలింగేశ్వరస్వామి, సుబ్రమణ్యస్వామి ఆలయంలోని శివయ్యస్వామి, నుంజుండేశ్వరస్వామి, గవి సిద్దేశ్వరస్వామి, బడే సోమనాథేశ్వరస్వామి ఆలయం వరకు కొనసాగింది. గిరి ప్రదక్షిణ అనంతరం భక్తులు బడే సోమప్పస్వామిను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు నంజుండేశ్వరస్వామి ఆలయంలో సిరిగుప్ప పవన్ సాయి, వడ్డే నవీన్ ప్రసాదాన్ని అందించారు.

## శిరూరు మట్టిపర్వతం కూలినచోటు ఇపుడు సెల్ఫీపాయింట్ :



శిరూరు మట్టిగుట్ట కూలినచోట సెల్ఫీలు తీసుకుంటున్న యువతీయువకులు

ఉత్తరకన్నడ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి : ఉత్తరకన్నడ జిల్లా అంకోలా తాలూకా శిరూరు వద్ద గతనెలలో జరిగిన మట్టిపర్వతం కూలిపోయిన ప్రమాద సంఘటనలో పలువురు మృతి చెందారు. అప్పుడు అక్కడ కాళినది జోరుగా ప్రవహించి ప్రమాదానికి కారణమైంది. కాగా ఇపుడు అదే చోటు అనేక మంది యువతీ యువకులకు సెల్ఫీ పాయింటుగా తయారైంది. శిరూరు మట్టిపర్వతం కూలిన ప్రమాదంలో కేరళకు చెందిన రెండు లారీలు నదిలోనికి కొట్టుకుపోయి ఇంకా జాడ తెలియలేదు. సరిగ్గా అదే పాయింట్‌లో పలువురు కేరళీయులు బుధవారం సెల్ఫీ ఫోటోలు తీసుకుంటూ హడావుడిగా కనిపించారు. లారీ నదిమధ్యలో ఇసుక మేట వేయటంతో వాటికింద చిక్కుకునిపోయింది. దీనిని బయటకు తీసేందుకు జిల్లా యంత్రాగం ఇప్పటకే మూడుసార్లు ప్రయత్నించింది. చివరకు గోవా నుంచి డ్రెడ్జర్ యంత్రాన్ని తెప్పించి నదినుంచి ఇసుకను బయటకు తోడేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

## మాజీ సిఎం దేవరాజ్ అరసు గురించి చవకబారు వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకుడికి క్లాసుపీకిన మాజీ మంత్రి విశ్వనాధ్ :



మాజీ మంత్రి హెచ్.విశ్వనాథ్.

మైసూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటకలో పేదలు దళితులకు గళంగా పనిచేసిన మాజీ సిఎం దేవరాజ్ అరసు గురించి విధానసభ బిజెపి ఉప నాయకుడు అరవింద్ బెల్లద్ చవకబారు వ్యాఖ్యలు చేసి ప్రజల్లో చులకన అయ్యారని బిజెపి ఎంఎల్సీ మాజీ మంత్రి విశ్వనాథ్ చెప్పారు. ఆయన మైసూరులో విలేకరులతో మాట్లాడారు. విదేశాల్లో ఉన్నత చదువులు చదివిన అరవింద బెల్లద్‌కు పాతమైసూరు ప్రాంతం చరిత్ర సరిగ్గా తెలియదని అన్నారు. దేవరాజ్ అరసు హయాంలో ఆయన పేదల పెన్నిదిగాపేరుపొందారని గుర్తుచేశారు. దున్నేవానికి భూమి భూసంస్కరణల అమలు, వెనుకబడిన కులాలకు అధికారంలో రిజర్వేషన్లు, దళితులకు భూమిహక్కులు కల్పించిన దేవరాజ్ అరసు సమకాలీన రాజకీయాల్లో నేటి తరాలకు మార్గదర్శకుడని చెప్పారు. ఇలాంటి నాయకుడి గురించి మాపార్టీ నాయకులు రిజర్వేషన్ల విషయంలో దేవరాజ్‌అరసు మాకు మోసం చేశారని అరవింద్ బెల్లద్ అరోపించటం సమంజసంగా లేదన్నారు. అరవింద్ మొదట చరిత్రను అధ్యయనం చేసి ఆతరువాత మాట్లాడాలని సలహానిచ్చారు. బిజెపి నాయకులు రిజర్వేషన్ల అమలు విషయంలో తలోరకంగా వ్యాఖ్యానాలు చేయటాన్ని మొదట నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అరసు అమలుచేసిన రిజర్వేషన్ల వలన ఈరోజు కర్ణాటకలో పేదదళిత ముస్లిం మరియు మహిళలు పరిపాలన పగ్గాలు చేపట్టారని గుర్తుచేశారు.

## కర్ణాటకలో డ్రగ్స్‌మాఫియాకు బ్రేకులు వేస్తాం :సిఎం సిద్దరామయ్య



బెంగళూరులో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి సిద్దరామయ్య.

బెంగళూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్తప్రతినిధి : కర్ణాటకలో డ్రగ్స్ మాఫియా భరతం పట్టేందుకు సర్కారు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని ముఖ్య మంత్రి సిద్దరామయ్య చెప్పా రు. ఆయన బుధవారం బెంగళూరులో పోలీసు ఆరోగ్య, విద్యాశాఖల మంత్రు లు అధికారులతో సమావేశమై చర్చించారు. బెంగళూరుతో సహా అన్ని చోట్ల పోలీసుస్టేషన్ల ఎస్ఐలకు తెలియకుండా డ్రగ్స్ విక్రయాలు జరగబోవని చెప్పారు. మొదట స్టేషన్ అధికారులు ఆయా స్టేషన్ల పరిధిలో కట్టుదిట్టమైన నిగా వేసి మాదకద్రవ్యాల విక్రయాలు, వాడకం స్పాట్లను గుర్తించి వెంటనే అదుపు చేయాలని సూచించారు. ఇందుకోసం హోంశాఖ మంత్రి అధ్యక్షతన ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తునట్లు ప్రకటించారు. దీంట్లో ఆరోగ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి వైద్యవిద్యమంత్రి సభ్యులుగా ఉంటారని చెప్పారు. ఈ టాస్క్‌ఫోర్సు కమిటి తరచుగా సమావేశమై డ్రగ్స్ విక్రయాలు వాడకాలు స్థితిగతుల గురించి ఆరాతీసి నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రగ్స్ విక్రయాలు అదుపుచేయకపోతే ఆయా జిల్లా ఎస్పీలను డివైఎస్పీలను బాధ్యులుగా చేసి కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

